# రైతులంటే కాంగ్రెసోళ్లకు కడుపు మంట

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- రామన్నపేట, కట్టంగూర్, నకిరేకల్ మండలాల్లో విస్తృత ప్రచారం



రామన్నపేట: కొమ్మాయిగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, నవంబర్ 27 : సీఎం కేసీఆర్ ప్రభుత్వం యాసంగి పంటకు రైతు బంధు సాయం రైతుల ఖాతాల్లో జమ చేస్తామనుకుంటే కడుపుమంటతో కాంగ్రెసోళ్లు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి డబ్బులు వేయకుండా నిలిపి వేయించారని బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.మండలకేంద్రంతో పాటు కొమ్మాయిగూడెం, సర్నేనిగూడెం గ్రామాల్లో సోమవారం ఆయన గడపగడపకూ వెళ్లి కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. మహిళలుమంగళహారతులతో తిలకం దిద్ది స్వాగతం పలికారు ఈసందర్భంగా ప్రధానకూడళ్లలో ఆయన మాట్లాడుతూ.రూ. 30 కోట్లతో పట్టణ కేంద్రంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు దాంతో పట్టణ రూపురేఖలు మారనున్నాయన్నారు. ప్రతి గ్రామంలో కోటి రూపాయలకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ప్రజలు కంటి ముందు జరుగుతున్న అభివృద్ధిని, ఎల్లప్పు డు ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిని గుర్తించి ఓటు వేయాలన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసిన హ్యాట్రిక్ సీఎం కేసీఆరేనని అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా అమిత్‌రెడ్డి, సర్పంచులు ధర్నెరాణి మధు, ఎడ్ల మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్‌వై రాష్ట్ర ఉపాధ్యక్షుడు చైర్మన్ కడారి స్వామి, నంద్యాల భిక్షంరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షకార్యదర్శులు పోతరాజు సాయికుమార్, జాడ సంతోష్, ఉపసర్పంచులు పొడిశెట్టి కిషన్, బెల్లి అంజయ్య, నాయకులు బందెల రాములు, ముక్కాంముల దుర్గయ్య, సాల్వేరు అశోక్, మిర్యాల మల్లేశం, ఎస్కే చాంద్, గురిజాల రాంరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ధర్నె భాస్కర్, బుర్రి శ్రీశైలం, నర్ర మల్లేశ్, బాలగోని గణేశ్ రూపాని వెంకటేశ్ ఉన్నారు.

## ప్రజలంతా బీఆర్ఎస్ వైపే



కొమ్మాయిగూడెంలో ప్రచారానికి హాజరైన ప్రజలు

కట్టంగూర్: కాంగ్రెసోళ్లు ప్రజలపై కపట ప్రేమ కురిపిస్తున్నారని బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ముత్యాలమ్మగూడెం జీపీ పరిధిలోని బిల్లం కానిగూడెం సోమవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మీ అందరి దీవెనలతో మళ్లీ గెలిస్తే నియోజకవర్గాన్ని అని విధాలా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. వ్యవసాయానికి 24 కరెంటిచ్చే బీఆర్ఎస్ కావాలా..మూడు గంటలు మాత్రమే ఇస్తామంటున్నా కాంగ్రెస్ కావాలో రైతులు ఆలోచించుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, మాజీ సర్పంచులు పులకరం లింగస్వామి, గాదబోయిన యాదయ్య, మల్లెబోయి శ్రీను. నాయకులు అమరోజు నర్సింహ, కట్టా జానకిరెడ్డి, పులకరం కొండల్, కాడింగ్ లింగస్వామి, ఎల్క సైదులు, ఎల్క మధు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు

రామన్నపేట : రామన్నపేట మాజీ జడ్పీటీసీతో పాటు మరో 50 మంది సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యేచిరుమర్తి లింగయ్య గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నీర్నెంముల సర్పంచ్ ముత్యాల సుజాత రవి, గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం సతీశ్, ఉపసర్పంచ్ చల్ల సత్యప్రకాష్‌ఉన్నారు.

## అయిటి పాముల ప్రాజెక్టుపై వీరేశానివి తప్పుడు ప్రచారం

కడపర్తి రోడ్‌షోలో బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి

నకిరేకల్ : 2018లోనే అయిటి పాముల ప్రాజెక్ట్ లిఫ్ట్ మంజూరు చేయించానని తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య విమర్శించారు. నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంలో సోమవారం ఆయన ఎంపీ బడుగుల లింగయ్యతో కలిసి ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం కడపర్తి మెయిన్ సెంటర్‌లో రోడ్‌షోలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడారు. వేముల వీరేశం మంజూరుచేసినట్లు నిరూపించ లేకపోతే ఎన్నికల బరిలో నుంచి నువ్వు తప్పుకుంటువా అని సవాల్ విసిరారు. తానే రూ.100 కోట్లతో అయిటిపాముల లిఫ్ట్ మంజూరు చేయించానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో ప్రచారాలు చేస్తూ తమ కార్యకర్తలను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మంచి, చెడులను ఆలోచించి తనకు ఓటు వేస్తే ఐదేళ్లు కాపాడే బాధ్యత తనదేనన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, చింతల సోమన్న, నలగాటి ప్రసన్నరాజ్, సందినేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గొర్ల సరిత వీరయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్ కొండ శ్రీను, గ్రామశాఖ అధ్యక్షులు కొప్పు సోమయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు పల్లెబోయిన ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తిని మరోసారి గెలిపించండి

- గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు

నకిరేకల్, నవంబర్ 27 : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ కోరారు. నకిరేకల్ మండలం పాలెంలో సోమవారం ఆయన గడపగడపకూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మం డల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, సర్పంచ్ ఏకుల కవితా విజయ్, తేజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీలు నాగెల్లి వెంకటయ్య, మాచర్ల స్వామి, పాల్గొన్నారు.
చిట్యాల: మండలంలోని సుంకెనపల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆవుల అయిలయ్య స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. సర్పంచు కక్కిరేణి బొందయ్య, ఉపసర్పంచు బాతరాజు రవీందర్, యాకారి నరేందర్ పాల్గొన్నారు. చిట్యాలలోని 12వ వార్డులో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, పబ్బతి సత్యనారాయణ, ఆవుల ఆనంద్, గఫార్, జిట్ట శేఖర్ పాల్గొన్నా రు. 4వ వార్డులో కౌన్సిలర్ జమాండ్ల జయమ్మాశ్రీనివాస రెడ్డి, 6వ వార్డులో కౌన్సిలర్ పందిరి గీతా రమేశ్, 5వ వార్డులో నేతాజీ యువజన సం ఘం గౌరవ అధ్యక్షుడు గుండెబోయిన సైదులు, 7వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.
నార్కట్‌పల్లి : జువ్విగూడెం గ్రామంలోఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ఓటను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడి స్వామి, వట్టి నర్సిరెడ్డి, గంట వెంకన్న, కటికం శ్రీనివాస్ రెడ్డి, రుతివేందర్ పాల్గొన్నారు



నకిరేకల్: పాలెంలో ఓటు అభ్యర్థిస్తున్న దూదిమెట్ల బాలరాజు యాదవ్

# నేటితో ప్రచారానికి తెర

నల్లగొండ ప్రతినిధి, నవంబర్27(నమస్తే తెలంగాణ) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు నెలలకు పైగా హోరెత్తిన ఎన్నికల ప్రచారానికి నేటితో తెరపడనుంది. పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగియనుంది. నేడు ప్రచారానికి చివరి రోజు కావడంతో భారీ ర్యాలీలు, సభలతో నియోజకవర్గాలన్నీ సందడిగా మార నున్నాయి. నేటి సాయంత్రం తర్వాత ఆయా పార్టీల అభ్యర్థులంతా ఇక కీలకమైన పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించనున్నాయి. గత నెల 9వ తేదీన ఎన్నికల షెడ్యూల్, ఈ నెల3న నోటిఫికేషన్ వెలువడింది. దీని ప్రకారంగా ఈ నెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. ఈ ఎన్నికల షెడ్యూల్‌కు చాలా ముందుగానే బీఆర్ఎస్ కదనరంగానికి సిద్ధమైంది. ఆగస్టు 21న బీఆర్ఎస్ తన అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలనే గెలుపు గుర్రాలుగా భావిస్తూ తిరిగి వారినే అభ్యర్థులుగా ఎంపిక చేసింది. దాంతో సహజంగానే ప్రచారంలోనూ కాంగ్రెస్, బీజేపీల కంటే ఎంతో ముందంజలో ఉన్నారు. ప్రతి ఊరిని, ప్రతి గడపనూ టచ్ చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సక్సెస్ అయ్యారు. ఒక్కో ఇంటిని ఐదారుసార్లకు పైగా టచ్ చేస్తూ ఓటర్లను ఆలోచింపజేశారు. జిల్లాలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధితో పాటు మిగిలి ఉన్న సమస్యల పరిష్కారం కూడా బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్న నమ్మకాన్ని ప్రజల్లో కలిగించడంలో సక్సెస్ అయ్యారు. స్వరాష్ట్రంలో గ్రామాల్లో వస్తున్న మార్పులు కళ్ల ముందే ఉన్నాయంటూ వీటన్నింటి గురించి ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దాంతో చాలా గ్రామాల్లో మెజార్టీ ప్రజలు బీఆర్ఎస్ ఓటు వేస్తామని బహిరంగంగానే ముందుకు వచ్చారు. ఇక ఇదేసమయంలో కొన్ని తండాల్లో, గ్రామాల్లో మూకుమ్మడిగా ప్రజలంతా బీఆర్ఎస్‌కు మాత్రమే ఓటు వేస్తామంటూ స్వచ్ఛందంగా ప్రకటనలు చేశారు. దాంతో ఆయా నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు పూర్తి సానుకూల వాతావరణం కనిపిస్తోంది. వీటిన్నింటి రీత్యా రాష్ట్రంలో అధికారంలో కేసీఆర్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని విశ్వసించేవారి సంఖ్య గననీయంగా పెరిగినట్లు రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

## కేసీఆర్ ప్రచారంతో మరింత భరోసా...


ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను బీఆర్ఎస్ అధినేత చుట్టివచ్చారు. గత నెల 16న భువనగిరి సభతో ప్రారంభమై 26న మునుగోడు, 29న కోదాడ, తుంగతుర్తి, ఆలేరు, 31న హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ, ఈ నెల 14న నాగార్జునసాగర్, 20న నకిరేకల్, నల్లగొండ, ఫైనల్‌గా 21న సూర్యాపేట ప్రజాఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఆయా నియోజకవర్గాల్లో చేసిన అభివృద్ధిని వివరిస్తూ రైతు వ్యతిరేక కాంగ్రెస్ విధానాలను తూర్పార పట్టారు. మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే మిగిలిన పనులన్నీ పూర్తి చేసే బాధ్యత తనది చెప్పారు. దాంతో ప్రజల నుంచి కూడా సానుకూలత వ్యక్తమైంది. కేసీఆర్ పాల్గొన్న ఏ సభను చూసినా తండోపతండాలుగా జనం కదం తొక్కడంతో మరోసారి ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్‌కు తిరుగులేదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. కేటీఆర్, హరీశ్‌రావు సైతం అవసరాన్ని బట్టి పలుచోట్ల రోడ్‌షోలు నిర్వహించగా భారీ ఎత్తున యువత భాగస్వామం అయ్యింది.

## విపక్ష అగ్రనేతలు సైతం..

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఆ పార్టీల అగ్రనేతలు సైతం జిల్లాకు వచ్చారు. నల్లగొండలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, బీజేపీ నుంచి అమిత్‌షా కూడా నల్లగొండతో పాటు సూర్యాపేట సభల్లో పాల్గొన్నారు. భువనగిరిలో కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ, హు జూర్‌నగర్‌లో బీజేపీ జాతీయఅధ్యక్షుడు జేపీ నడ్డాలు ప్రచారంలో పాల్గొన్నారు. సీపీఎం జాతీయ ప్రధానకార్యదర్శి భువనగిరి రోడ్‌షో నిర్వహించారు.

## పోల్ మేనేజ్‌మెంట్‌నే కీలకం

నేటి సాయంత్రం 5గంటలతో ప్రచారం ముగియనుండడంతో అన్ని పార్టీల అభ్యర్థులు పోల్‌మేనేజ్‌మెంట్‌పైనే దృష్టి సారించనున్నాయి. ఇన్నాళ్ల ప్రచారాన్ని ఓట్ల రూపంలో మల్చుకోవడమే ఇప్పుడు కీలకంగా మారింది. నేడు, రేపు అందరూ ఇదే పనిలో ఉండనున్నారు. గురువారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందరూ మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిందే.




# ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపిద్దాం

బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి



శాలిగౌరారం: రామగిరిలో కారు గర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న హతీశ్‌రెడ్డి

శాలిగౌరారం, నవంబర్ 27 : తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మరోమారు గెలిపించాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్ రెడ్డి కోరారు. మండలంలోని రామగిరి గ్రామంలో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండారు శంకరయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల సాయిబాబా, బండారు లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సైదులు, అంకిరెడ్డి సత్తయ్య, నిమ్మల శ్రీనివాస్, హరీశ్, నరేశ్ పాల్గొన్నారు.